సింగరేణిలో వారసత్వ ఉద్యోగాల ఘనత టీబీజీకేఎస్, కేసీఆర్‌దే

● టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్

కాసిపేట : 2 ఇంక్లైన్ గనిపై మాట్లాడుతున్న టీబీజీకేఎస్ నాయకులు

కాసిపేట, డిసెంబర్ 12 : సింగరేణిలో వారసత్వ ఉద్యోగాలు పోగొట్టిన చరిత్ర జాతీయ సంఘాలదైతే కారుణ్య నియామ కాల ద్వారా వారసత్వ ఉద్యోగాలు ఇప్పించిన ఘనత టీబీజీ కేఎస్, కేసీఆర్‌దేనని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడి పల్లి సంపత్, టీబీజీకేఎస్ రీజినల్ సెక్రటరీ ఓ రాజశేఖర్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ బడికల సంపత్ కుమార్ పేర్కొ న్నారు. మంగళవారం మందమర్రి ఏరియాలోని కాసిపేట 2 ఇంక్లైన్ గనిపై టీబీజీకేఎస్ గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వేర్వేరుగా మాట్లాడుతూ సింగరేణిలో వారసుల వారసత్వ ఉద్యోగాలు పోగొట్టిన జాతీయ సంఘాలు ఏ మొహం పెట్టుకొని కార్మికులను ఓటు అడగడా నికి వస్తున్నారని, జాతీయ సంఘాలు గ్యారంటీల పేరుతో గారడీ చేయడానికి వస్తున్నారన్నారు. టీబీజీకేఎస్ ఇప్పటికీ కార్మికులకు హక్కులను సాధించి ఎన్నో గ్యారంటీలను అందించిందని తెలిపారు. సింగరేణిలో వారసత్వపు ఉద్యోగాలు పోగొట్టిన చరిత్ర జాతీయ సంఘాలదైతే వార సత్వ ఉద్యోగాలు ఇప్పించిన ఘనత టీబీజీకేఎస్, కేసీఆర్‌దేనన్నారు. గతంలో బాల్క సుమన్, కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారమే కారుణ్య నియమా కాలు ద్వారా జాతీయ సంఘాల కుట్రను కూడా భగ్నం చేసి కార్మికుల కుటుంబంలో ఉద్యోగ కల్పన చేసి సంతోషాన్ని నింపారన్నారు. కార్మికులు గ్రహించి ఎవరి పక్షాన ఉంటారో అర్థం చేసుకొని మంచి నిర్ణయం తీసుకొని టీబీజీకేఎస్ బాణం గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్య క్రమంలో టీబీజీకేఎస్ ఏరియా కార్యదర్శి వొడ్నాల రాజన్న, కాసిపేట 2 ఇంక్లైన్ పిట్ కార్యదర్శి కారుకూరి తిరుపతి, అసి స్టెంట్ పిట్ సెక్రటరీ సారంగపాణి, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్ సెగ్గం శ్రీనివాస్, గోపాల కృష్ణ, కిరణ్, శివ, కృష్ణ మోహన్, రవి కిరణ్, భిక్షపతి, మహబూబ్, కార్మికులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యను అందించాలి

● సెక్టోరియల్ అధికారి సత్యనారాయణ మూర్తి

మాట్లాడుతున్న సెక్టోరియల్ అధికారి సత్యనారాయణ మూర్తి

పాల్గొన్న ఉపాధ్యాయులు

భీమారం, డిసెంబర్ 12 : విద్యార్థు లకు నాణ్యమైన విద్యను అందించా లని ప్రత్యేక పరిశీలకుడు సెక్టోరియల్ అధికారి సత్యనారాయణ మూర్తి సూచించారు. భీమారం మండల కేంద్రంలోని స్థానిక జడ్పీ పాఠశా లలో కాంప్లెక్స్ సమావేశాన్ని మంగళ వారం నిర్వహించగా మండలంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు చేశారు. ఉపాధ్యాయులకు కొత్త మెలకువలు నేర్చుకొని విద్యార్థులకు మంచి విద్యను అందించాలని సూచించారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు డీ విక్రమ్, మండల నోడల్ అధికారి సురేశ్, ఆర్పీ స్వరూప తదితరులున్నారు.

డీఎంఎఫ్‌టీ రోడ్ల పరిశీలన

సీసీ రోడ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న ఎంపీడీవో ఎంఏ అలీం

కాసిపేట, డిసెంబర్ 12 : కాసిపేట మండలంలోని కొండాపూర్ యాప, లంబాడీతండా(డీ), ధర్మారావుపేట, మల్కేపల్లి, దేవాపూర్ రాంపూర్, దేవా పూర్ గ్రామాల్లో డీఎంఎఫ్‌టీ నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ఎంపీడీవో ఎంఏ అలీం పరిశీలించారు. ఈ సందర్భంగా సీసీ రోడ్ల నిర్మాణాల పనులను పరిశీలించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు.

మున్సిపల్ చైర్‌పర్సన్‌ను కలిసిన ఇన్‌చార్జి కమిషనర్

మున్సిపల్ చైర్‌పర్సన్‌కు పూలమొక్క బహూకరిస్తున్న ఇన్‌చార్జి కమిషనర్

బెల్లంపల్లి, డిసెంబర్ 12: ఇటీవల ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్‌గా బాధ్య తలు స్వీకరించిన భుజంగరావు మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేతను మర్యాద పూర్వకంగా కలిశారు. చైర్‌పర్సన్ చాంబర్‌లో కలిసి పూల మొక్కను బహూకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ కే.శ్రీనివాస్, ఎంఏఈ సందీప్, టీవో ఆశ్రిత్, సీనియర్ అసిస్టెంట్ సర్వర్ పాల్గొన్నారు.

దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం కార్యవర్గం ఎన్నిక

హాజీపూర్, డిసెంబర్ 12 : దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దీపక్ ఉపా ధ్యాయ్, ఉపాధ్యక్షుడిగా గోనె రాజు, ప్రధాన కార్యదర్శిగా సిరిగిరి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా వెంకటేశ్, ట్రెజరర్‌గా శ్రీనాథ్‌ను ఎన్నుకున్నారు. ఎన్ని కైన అధ్యక్షుడు దీపక్‌కు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన జక్కుల రవి నియామక పత్రాన్ని అందజేశారు.

పశువైద్య శిబిరం

వేమనపల్లి, డిసెంబర్ 12 : మండలంలోని బుయ్యారంలో మంగళవారం ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 19 మంది రైతులకు చెందిన 26 గేదె జాతి పశువులకు ఉచిత గర్భ కోశ చికిత్స చేసి మందులను అందజేశారు. ఏ1 ద్వారా పుట్టిన 11 దూడలకు నట్టల నివా రణ మందులను వేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గోగర్ల శ్రీనివాస్, పశువై ద్యాధికారి చందన్, ఓఎస్ ఫిరోజ్, గోపాలమిత్ర సూపర్ వైజర్ రవి, గోపాల మిత్ర శ్రీకాంత్, సురేశ్, పాడి రైతులు పాల్గొన్నారు.

షష్టి మల్లన్న వారోత్సవాలు ప్రారంభం

నెన్నెల, డిసెంబర్ 12 : కార్తిక మాసం ముగిసిన మార్గశిర అమావాస్య మంగళవారం నుంచి ప్రారంభం కావడంతో గ్రామాల్లో మల్లన్న బోనాల సందడి నెలకొన్నది. ఏడు వారాల పాటు ఈ బో నాల సందడి ఉంటుంది. అమావాస్య రోజు నుంచే గ్రామాల్లో బోనాల కోసం ఏడు వారాల పాటు ఇంట్లో భక్తి శ్రద్ధలతో నియమాలు పాటిస్తారు. పాలు, పెరుగు, నెయ్యి, మందు, మాంసానికి దూ రంగా ఉంటారు. మొదటి బోనం పోసేవరకు నియ మాలు పాటిస్తుంటారు. మొదటివారం ఇంటిలో బోనాలు పోసి మరో వారం సమీపంలో శివ మల్లన్న ఆలయాల్లో బోనాలు పోసి మొక్కులు చెల్లి

బోనాలు సమర్పిస్తున్న భక్తులు

స్తారు. ఇలా సంక్రాంతి వరకు బోనాలు పోస్తునే ఉంటారు. బోనాలు, మల్లన్న కథలు, మల్లన్న కల్యాణం, అన్న సంతర్పణలు ఆది, బుధవారాల్లో భక్తులు చేస్తుంటారు. నెలపాటు గ్రామా ల్లో ఎక్కడ చూసినా బోనాల సందడే కనబడుతున్నది.

ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోండి

కోటపల్లి, డిసెంబర్ 12 : భారతీయ స్టేట్ బ్యాంక్ ఆధ్వర్యంలో స్వయం ఉపాది శిక్షణ సంస్థ ద్వారా ఈ నెల 14 నుంచి జనవరి 12 వరకు పురుషులకు నిర్వహించనున్న ఏసీ, ఫ్రిజ్ రిపేరింగ్ శిక్షణ కార్యక్ర మాన్ని సద్వినియోగం చేసుకోవాలని సంస్థ డైరెక్టర్ కుమ్రం లక్ష్మణ్ ఒక ప్రకటనలో కోరారు. 18 సంవ త్సరాల నుంచి 45 సంవత్సరాల్లోపు వయస్సు ఉండి 10వ తరగతి పాస్/ఫెయిల్ అయిన అభ్య ర్థులు ఈ శిక్షణ కార్యక్రమానికి అర్హులని పేర్కొ న్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్, కుమ్రంభీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, మంచిర్యాల జిల్లాలోని అభ్యర్థులు దరఖాస్తు చేసుకొని ఈ నెల 14వ తేదీ ఉదయం 10 గంటలలోగా ఉట్నూర్ ఎస్ బీఐ రూరల్ సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ ట్రెనింగ్ సెంటర్ కార్యాలయంలో సంప్రదించాలని సూచిం చారు. పూర్తి వివరాల కోసం సెల్ నంబర్ 9949412159, 8096093085, 89856 33226 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

గ్రామీణ పోస్టల్ ఉద్యోగుల నిరవధిక సమ్మె

తాండూర్‌లో పోస్టాఫీస్ వద్ద సమ్మెలో పాల్గొన్న పోస్టల్ ఉద్యోగులు

తాండూర్, డిసెంబర్ 12 : గ్రామీణ పోస్టల్ ఉద్యో గుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ బ్యాంక్ సేవక్స్, ఆల్ ఇండియా గ్రామీణ డక్ సేవక్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు నిరవధిక సమ్మె చేపట్టారు. మంగళవారం తాండూర్‌లోనితపాలా కార్యా లయం ఎదుట తాండూర్, మాదారం, రేచిని సబ్ పోస్ట్ ఆఫీస్ ఉద్యోగులు నిరవధిక సమ్మెలో పాల్గొని నిరసన తెలిపారు. 8 గంటల పని, పింఛన్ సహా, సీనియర్ జీడీఎస్ ఉద్యోగులకు సర్వీస్ అదనపు ఇంక్రీమెంట్స్, గ్రూప్ ఇన్సూరెన్స్ రూ.5 లక్షలకు పెంచాలని, గ్రాట్యూటీ రూ.5 లక్షలకు పెంచాలని, తదితర డిమాండ్లను నెరవేర్చాలన్నారు. ఈ సమ్మె లో తపాలా ఉద్యోగుల సర్కిల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ, తాండూర్ గ్రామీణ డాక్ సేవక్ అబ్దుల్ హక్, మాసాడి గోపాల్, ఎండీ ఫారూఖ్ అలీ, దేవాజీ, పెద్దులు, మోహన్, హమీద్, మేధావి, దీపిక, రాజ మణి, వెంకటేశ్ పాల్గొన్నారు.

ఉచిత బస్సు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకోండి

బస్సును ప్రారంభిస్తున్న నాయకులు

చెన్నూర్ రూరల్, డిసెంబర్ 12: మహిళలు ఉచిత బస్సు ప్రయా ణాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాగాపూర్ మాజీ సర్పంచ్ బిరుదు రవి కుమార్ సూచించారు. నాగాపూర్‌లో మంగళవారం బస్టాప్ వద్ద మాట్లాడారు. బస్సుల్లో మహిళలు ఎలాంటి చార్జీలు చెల్లించకుండా ఉచితంగా ప్రయాణించవచ్చని తెలిపారు. ఈ కార్య క్రమంలో నాయకులు దాదా శ్రీనివాస్, తిరుపతి తదితరులున్నారు.

ఈజీఎస్ తనిఖీలపై గ్రామసభ

కోటపల్లి మండలం రాపనపల్లిలో ఈజీఎస్ తనిఖీలపై గ్రామసభ

కోటపల్లి, డిసెంబర్ 12 : కోటపల్లి మండలం రాపనపల్లి, ఎడగట్ట, సర్వాయిపేట ఉపాధి హామీ తనిఖీలకు సంబంధించిన గ్రామసభ లను నిర్వహించారు. తనిఖీ బృందం చేపట్టిన తనిఖీల వివరాలను ఈ సందర్భంగా గ్రామసభలో చదివి వినిపించారు. గ్రామ పంచా యతీలో నిర్వహించిన తనిఖీలకు గ్రామస్తులు, సిబ్బంది సహకరిం చినందుకు అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు గుర్రం లక్ష్మీరాజన్న, కాయిత మల్లేశ్, పసునూటి వసంత కుమారి, పంచాయతీ కార్యదర్శులు కమల్ హాసన్, రాళ్లబండి సంతోష్, అంద్రాజ్ రాజశేఖర్, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి

మంత్రి కొండ సురేఖకు సమస్యలు వివరిస్తున్న సామాజిక కార్యకర్త రంగప్రశాంత్

బెల్లంపల్లిరూ రల్, డిసెంబర్ 12: బెల్లంపల్లి మండలంలోని లంబాడీతండా గ్రామంలో సమ స్యలు పరిష్కరిం చాలని కోరుతూ మంగళవారం హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో గల ప్రజాదర్బార్‌లో సామాజిక కార్యకర్త రంగ ప్రశాంత్ రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొండ సురేఖకు వినతిపత్రం అందించారు. లంబాడీతండా ఏర్పడి వందేళ్లయినా అంగన్‌వాడీ కార్యాలయం లేక చిన్నారులు అద్దె భవనంలో చదువుతున్నారని, ప్రాథమిక పాఠశాల భవనాన్ని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. క్రీడా మైదానాన్ని గుర్తించడంతో పాటు తమ గ్రామానికి నూతన పంచాయతీ కార్యాలయ భవనం నిర్మాణానికి నిధులను మంజూరు చేయాలని కోరారు.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ స్కూల్ లీగ్ పోటీలు

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 12 : అండర్ – 17 ఉమ్మడి ఆది లాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ స్కూల్ లీగ్ బాల, బాలికల పోటీలు ఈ నెల 16, 17 తేదీల్లో మందమర్రిలోని సింగరేణి హై స్కూల్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి గోనె శ్యాంసుందర్ రావు, కనపర్తి రమేశ్ మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రథమ బహుమతిగా రూ. 5000, ద్వితీయ బహుమతిగా రూ. 3000, తృతీయ బహుమతిగా రూ. 2000 నగదు అందజేయబడుతుందన్నారు. క్రీడాకారులు ఆధార్ కార్డు, బోనఫైడ్ సర్టిఫికెట్లతో రావాలని, ప్రతి టీంలో 8 మంది క్రీడాకారులు, ఒక కోచ్‌కు మాత్రమే అనుమతి ఉంటుంద న్నారు. టీం ఎంట్రీలను ఈ నెల 13వ తేదీ ఐదు గంటలలోపు తీసు కోనున్నామని, టీంలు ఈ నెల 15వ తేదీ సాయంత్రం 8 గంటల లోపు రిపోర్టు చేయాలన్నారు.

వింత వ్యాధితో కుక్కలు మృతి

భీమారం, డిసెంబర్ 73 : భీమారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో వింత వ్యాధితో కుక్కలు పదుల సంఖ్యలో మరణి స్తున్నాయి. ఇటీవల జయశంకర్ కాలనీ, ఆవుడం క్రాస్ రోడ్డు సమీ పంలో కుక్కలు వ్యాధులతో మృతి చెందాయి. వాటి కళేబరాలతో కాలనీల్లో దుర్వాసన వస్తున్నది. దీని ప్రభావంతో వ్యాధులు వచ్చే ఆవకాశం ఉందని వాటిని తొలగించాలని అధికారులను స్థానికులు కోరుతున్నారు.